## ఆయనకు కావలసినదల్లా వార్తాపత్రిక చదువుకోడానికి కళ్ళద్దాలు



ఆంధ్రప్రదేశ్ ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలోని తన గ్రామం పొదలకూరు వీధిలో నడుస్తున్నప్పుడు ఎల్విపిఇఐ విజన్ టెక్నీషియన్ ఎ కామాక్షి 75 ఏళ్ళ వృద్ధుడు చంద్ర ఆదెయ్య వార్తాపత్రిక చదువుకోడానికి ఇబ్బంది పడుతుంటే చూసి దగ్గరకు వెళ్ళింది. తనకు వార్తలు చదువుకోవడం ఇష్టమని, దృష్టి తగ్గిపోవడం వలన చదవడం కష్టంగా ఉన్నదని ఆయన కామాక్షితో చెప్పారు. తన వయస్సువలన ఇంక ఎప్పటికీ మంచిచూపు తిరిగిరాదని చెప్పి బాధపడ్డారు. కామాక్షి ఆయనను కేంద్రానికి వచ్చి కంటిపరీక్ష చేయించుకోవడానికి ఒప్పించింది. కళ్ళద్దాలతో ఆయన వక్రీకరణ దోషాన్ని తేలికగా సరిచేసారు. స్పష్టంగా చూడగలుగుతున్నందుకు ఆయన అమితానందంతో “ఈ కళ్ళద్దాలవలన మళ్ళీ సంతృప్తిగా చదువుకోగలుగుతాను” అన్నారు.

“మా అమ్మగారు, శాంతా త్యాగరాజన్‌ను ఎంతో గౌరవపూర్వకంగా చూసుకున్నందుకు, అత్యుత్తమమైన చికిత్స అందించినందుకు కాటరాక్ట్ మరియు కార్నియా విభాగాలలోని ఆప్తల్మాలజిస్టులకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆమె రెండుకళ్ళ శుక్లాలకు శస్త్రచికిత్స చేసిన డా రష్మి కృష్ణమూర్తికి, ఆమె కార్నియా సమస్యకు సమర్ధవంతంగా చికిత్సచేసినందుకు డా జగదీష్ సి రెడ్డికి కూడా ప్రత్యేక అభివందనాలు.”

నారాయణ చంద్ర

## మా బాబు ఇప్పుడు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలుగుతాడు



ఒడిషా రాయగడ జిల్లాలోని గిరిజన ప్రాంతానికి చెందిన ఐదేళ్ళ అమిత్ బొడిగాకు చూడటంలో సమస్యలుండటంతో, వస్తువులు తగిలి ఎదురుదెబ్బలు తగిలేవి. ఆందోళన చెందిన తల్లిదండ్రులు రాయగడలోని ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రానికి అమిత్‌ను తీసుకువెళ్ళారు. అక్కడ అతనికి రెండు కళ్ళలో జన్మనిద్ధ శుక్లాలున్నాయని నిర్ధారించి, విశాఖపట్టణంలోని తృతీయశ్రేణి కేంద్రానికి తీసుకువెళ్ళమని సూచించారు. అక్కడ డా వీరేందర్ సచ్‌దేవా నేతృత్వంలోని బృందం బాబు రెండుకళ్ళకూ శస్త్రచికిత్స చేసింది. అమిత్ మొట్టమొదటిసారి తన చుట్టూరా వస్తువులను చూడగలిగాడు. తన పనులు చేసుకోగలమేరకు చూపు వచ్చింది. ఇంకా ముందుగా తీసుకువచ్చినట్లయితే శస్త్రచికిత్స ఫలితాలు మరింత మెరుగుగా ఉండేవి. చదువు కొనసాగించడానికి తన చూపును అవసరమైనంత ఉపయోగించగలగటానికి బాబు ప్రస్తుతం దృష్టి పునరావాస సేవలను పొందుతున్నాడు. “ఇది నిజంగా బాబు జీవితాన్ని మార్చివేసిన శస్త్రచికిత్స. మా బాబు ఇప్పుడు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలడు. ఇది సాధ్యపరచిన ఎల్విపిఇఐ బృందానికి మేము ఎంతో ఋణపడి ఉన్నాము,” అన్నారు శ్రీ మన్మథ్ బొడిగా.